అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

• కలెక్టర్ సంతోష్

గద్వాల, డిసెంబర్ 13 : అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ వినియోగం, సర్వే నిర్వహణపై పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా శుక్రవారం సంబంధిత అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై చేస్తున్న సర్వే ఈనెల 31నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడుతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 1,46,832 దరఖాస్తులు వచ్చాయని ఇప్పటి వరకు 5,663 దరఖాస్తులు సర్వే పూర్తి చేశామని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి 500మంది దరఖాస్తు దారులకు ఒకరు చొప్పున సర్వేయర్‌ను, నలుగురు సర్వేయర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు తెలిపారు. మండలానికి సంబంధించి సర్వేను పర్యవేక్షించడానికి ఎంపీడీవోను నోడల్ అధికారిగా నియమించామన్నారు. ప్రతి రోజూ 30 దరఖాస్తులు అధికారులు పూర్తి చేయాలని, సర్వేయర్ ప్రతి రోజూ చేసిన దరఖాస్తుల సంఖ్యను గ్రామపంచాయతీ స్థాయిలో నివేదించాల్సి ఉంటుందన్నారు. తప్పులు లేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో పక్కగా నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం సందేహాల నివృత్తి చేసేందుకు మండల, జిల్లా స్థాయిలో గ్రీవెన్స్ సెంటర్లు ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంచాలన్నారు. సర్వే కోసం భూమి యాజమాన్య పత్రం అత్యంత ముఖ్యమైనదని, సొంత ఇంటి స్థలం ఉందా, ఉంటే దానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, అవి లేకపోతే ఇంటి పన్ను రసీదులు, తెల్లరేషన్ కార్డు వివరాలను పరిశీలించాలన్నారు. ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, తాసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు సమన్వయంతో సర్వే పనులు చేపట్టాలని సూచించా రు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జెడ్పీసీఈవో కాంతమ్మ, డీపీవో శ్యాంసుందర్ తాసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

జోగులాంబ ఆలయ కమిటీ మాజీ చైర్మన్‌కు పరామర్శ

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్, డిసెంబర్ 13 : జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ పాలక మండలి మాజీ చైర్మన్ కోనేరు చిన్నకృష్ణయ్య నాయుడును ఎమ్మెల్యే విజయుడు శుక్రవారం పరామర్శించారు. చిన్న కృష్ణయ్య నాయుడు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కర్నూల్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతుండగా, ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఆలయ ధర్మకర్త నీలప్ప, కోనేరు దేవేంద్రనాయుడు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 13 : ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో శుక్రవారం ఎమ్మెల్యే విజయుడు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. వడ్డేపల్లి మండలం తనగలకు చెందిన నాగేంద్రప్పకు రూ.60వేలు, శాంతినగర్‌కు చెందిన సూర్యనారాయణకు రూ.60వేల చెక్కును ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, గోపాల్, రఘురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల్లో కేసీఆర్ పేరు చిరస్మణీయం

• బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు
• ఎడ్లబండ్ల గిరక పోటీల ప్రారంభం

ఎడ్లబండ్ల గిరకపోటీలను ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు

గట్టు, డిసెంబర్ 13 : రైతుల్లో కేసీఆర్ పేరు చిరస్మరణీయమని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు అన్నారు. కేటీదొడ్డి మండలంలోని మల్లాపురంలో జరుగుతున్న సుంకులమ్మ, దేవమ్మ గ్రామ దేవతల ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ఎడ్లబండ్ల గిరక పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుబంధు, రైతుబీమా పథకాలను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని కొనియాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం దూరం చేస్తూ ప్రజల ఉసురుపోసుకుంటోందని విమర్శించారు. ఏడాదిలోనే కాం గ్రెస్ పాలనపై ప్రజలను విసుగొచ్చిందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మోనేశ్, శేఖర్ నాయుడు, శ్రీరాములు, తిరుమలేశ్, రాజునాయుడు, ఎండీ మాజ్, శివప్ప, వడ్డె తిమ్మప్ప పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడికి ఘన నివాళి

ధరూరు, డిసెంబర్ 13 : మండలకేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త గుడిసె నర్సప్ప (52) శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతునాయుడు బీఆర్‌ఎస్ నాయకుడు వెంకటేశ్ నాయుడుతో కలిసి బాధితుల ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు.కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు అబ్రహం, మోనేశ్ మారోజ్, బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎండీ మాజ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

పెబ్బేరులో వంట గదిని పరిశీలిస్తున్న యాదయ్య

• ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ యాదయ్య

పెబ్బేరు, డిసెంబర్ 13 : వసతి గృహల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఇన్‌చార్జి అదనపు కలెక్టర్, జెడ్పీ సీఈవో యాదయ్య అన్నారు. శుక్రవారం ఆయన పెబ్బేరులోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వంట గదిని పరిశీలించి పాత్రలు, గది ఎప్పుడూ శుభ్రంగా ఉండాలన్నారు. భోజనం విషయంలో పలు జాగ్రత్తలు పాటిస్తూ విద్యార్థులకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, కంచిరావుపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని ఆయన సూచించారు. ఆ యన వెంట ఎంపీడీవో రవీంద్ర, ఎంపీవో రోజా తదితరులు ఉన్నారు.

భోజనం నాణ్యతగా ఉండాలి

• ఉపాధి కల్పనాధికారి ప్రియాంక

మల్దకల్, డిసెంబర్ 13 : పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని జిల్లా ఉపాధి కల్పనాధికారిణి ప్రియాంక అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. ముందుగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో కలిసి సామూహిక భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులను గుర్తించి వారి వివరాలను సేకరించి తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి విద్యార్థులు పాఠశాలల కు వచ్చేలా చూడాలని ఎంఈవోను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈవో సురేశ్, ఉపాధ్యాయులు, రాజేశ్వర్‌రెడ్డి, రమణమ్మ, సుహాసిని పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, NISAR ALI S/o KHASIM ALI, R/o 3-2-61, Veerannapet, Mahabubnagar-509001, TG, hereby affirm that I, have changed my name from NISAR ALI S/o KHASIM ALI (Old name) to MOHAMMED NISAR ALI S/o KHASIM ALI (new name).
NT- MBNR

WANTED
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-AII

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

అభ్యర్థులు సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

గ్రూప్-2 పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారులు

వనపర్తి టౌన్, డిసెంబర్ 13 : ఈనెల 15,16వ తేదీ ల్లో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షలకు అభ్యర్థులు నిర్ణీత సమయానికి హాజరుకావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం ప్రకటనలో సూచించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల నుంచి ప్రారంభమయ్యే పరీక్షకు ఉదయం 9:30 గంటలు, మధ్యాహ్నం 2:30 గంటల వరకే అనుమతి ఉంటుందన్నారు. సమయానికి చేరుకునేలా ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాలను చూసుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక కార్డు ఒరిజినల్ గుర్తింపు కార్డు మాత్రమే తీసుకొని రావాలని, కలర్ జిరాక్స్ కాపీ తెచ్చినా చెల్లదని తెలిపారు. విద్యార్థులు బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్ను, హాల్ టికెట్ గుర్తింపు కార్డు తప్పా మరే విధమైన వస్తువులు కేంద్రంలోకి అనుమతి లేదని తెలిపారు. ఆడవారు మంగళ సూత్రం, గాజులు తప్పా ఎలాంటి ఆభరణాలు, హ్యాండ్ బ్యాగులు, పౌచ్‌లు తీసుకొని రావొద్దని సూచించారు. ది వ్యాంగులు పరీక్ష రాసేందుకు అర్హత కలిగిన వారు తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్ చీఫ్ సూపరింటెండెంట్‌కు చూపించాల్సి ఉంటుందని చెప్పారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన

వనపర్తి టౌన్, డిసెంబర్ 13 : ఈ నెల 15,16 తేదీల్లో జరుగనున్న గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను ప్రత్యేక పరిశీలకులు సాయిప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని గాయత్రి, ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలల కేంద్రాలను ఆయన పరిశీలించారు. అభ్యర్థులకు తాగునీటి వసతి, మౌలిక సదుపాయాలు, వెలుతురు బాగా ఉండేలా కేంద్రాలను చూసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు కృష్ణయ్య, శ్రీనివాస్‌యాదవ్, మల్లికార్జున్, మోహన్, రాము, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

అయిజ, డిసెంబర్ 13 : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో వ్యక్తి మృతిచెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకున్నది. ఇందుకు సంబంధించి స్థానికుల కథనం ప్రకారం.. విద్యుత్ శాఖలో స్పాట్ బిల్లర్‌గా విధులు నిర్వహిస్తున్న కృష్ణ(38) అంబేద్కర్ చౌరస్తాలో బైక్‌పై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు చక్రాల కింద పడగా, కాలు నుజ్జునుజ్జైంది. వెంటనే కర్నూల్ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై విజయభాస్కర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కృష్ణ మృతిపై విద్యుత్‌శాఖ ఏడీఈ గోవిందు, ఏఈ నరేందర్ విచారం వ్యక్తం చేశారు.

మేకలు, గొర్రెల చోరీ

• కర్ణాటకలో పట్టుబడిన 13 గొర్రెలు

గట్టు, డిసెంబర్ 13 : మండల కేంద్రం ఊరి చివరన గురువారం అర్ధరాత్రి తర్వాత మేకల, గొర్రెల చోరీ జరిగింది. బొలేరో వాహనంలో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు వాహనాన్ని దూరం ఆపి కొట్టంలో ఉన్న బందొడ్డి శేఖర్‌కు చెందిన 30జీవాలను వాహనంలో ఎత్తుకెళ్లారు. కాగా రాత్రి 2గంటల సమయంలో బహిర్భూమికి వెళ్లడానికి లేచిన ఓ మహిళ కొన్ని గొర్రెలు, మేకలు బయట సంచరించడం గ్రహించి భర్తకు సమాచారమిచ్చింది. వెంటనే ఆయన మేకలు, గొర్రెల యజమాని శేఖర్‌కు విషయం తెలియచేశారు. కాగా మొత్తంగా 70గొర్రెలు, 30 మేకలు చోరీకి గురయ్యాయని గుర్తించాడు. కాగా చోరీకి గురైన జీవాల్లో 13జీవాలను కర్ణాటకలోని గంగావతి సమీపంలోని కుక్కిడిపల్లి సంతలో అమ్ముతుండగా పట్టుకున్నట్లు తెలిసింది. కాగా మిలిగిన జీవాల కోసం జీవాల యజమాని, పోలీసులు గాలిస్తున్నారు. ఇదిలా ఉండగా జీవాల చోరీపై యజమాని బందొడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

మానవపాడు, డిసెంబర్ 13 : మండలంలోని పెద్దపోతులపాడుకు చెందిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రకాంత్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. అయిజకు చెందిన రాజేశ్ తన భార్య స్వగ్రామమైన చిన్నపోతులపాడుకు బైక్‌పై గురువారం వచ్చి రోడ్డు పక్కన నిలిపి కాలకృత్యాలకు వెళ్లాడు. పెద్దపోతులపాడుకు చెందిన బోయ వెంకటేశ్వర్లు రోడ్డుకు అడ్డంగా బండి తీయమని కులం పేరుతో దూషించడంతోపాటు రాడ్డుతో దాడి చేశాడు. దీంతో రాజేశ్ కుడి కాలుకు గాయాలయ్యాయి. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు వెంకటేశ్వర్లుపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

గడ్డివాము ట్రాక్టర్ దగ్ధం

ఎర్రవల్లి చౌరస్తా, డిసెంబర్ 13 : జాతీయ రహదారిపై పెను ప్రమాదం తప్పింది. గుర్రంగడ్డ నుంచి ఉండవెల్లికి గడ్డివాము లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ మార్గమధ్యలో శుక్రవారం ఉదయం పదోపటాలం గేటు వద్దకు రాగానే ప్రమాదవశాత్తు గడ్డి ట్రాక్టర్ దగ్ధమైంది. ప్రమాదం జరిగిన సమయంలో గ్రౌండ్‌లో పరేడ్‌లో ఉన్న పదోపటాలం సిబ్బంది, కమాండెంట్ సాంబయ్య ట్రాక్టర్‌ను కాల్వలో పారుతున్న నీళ్లు పోసి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. డ్రైవర్ స్వల్ప గాయాలయ్యాయి.

ప్రభుత్వ దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలి

పాన్‌గల్, డిసెంబర్13: ప్రభుత్వ దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఝాన్సీ అన్నారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీ కేంద్రాన్ని శుక్రవారం ఆమె తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి చంద్రశేఖర్, ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ వైద్యాధికారి లారెన్స్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేయాలి

గద్వాల రూరల్, డిసెంబర్13: రాజ్యాంగంలో ఎస్సీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికననే పొందుపర్చారని అదే మాదిరిగా ఎస్సీ వర్గీకరణ కూడా జనాభా ప్రాతిపదికననే చేసి ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్ మాదిగ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పోగుల రాజేశ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేశ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొంకల భీమన్న, మస్తాన్, రాజు, అశోక్, ఆంజనేయులు, భాస్కర్, మోషన్న, జయరాజు, ఆంజనేయులు, చరణ్, పరశురాం, డేవిడ్, మహేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులకు నష్టం

• బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

మాట్లాడుతున్న కుర్వ పల్లయ్య

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 13 : కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోకుండా విద్యావ్యవస్థను నాశనం చేయడానికి పూనుకోవడం దుర్మార్గమని బీఆర్‌ఎస్వీ జోగులాంబ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. శుక్రవారం రాజోలి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులలు, కస్తూర్బా, మైనార్టీ, వసతి గృహాలు ఏ విధంగా నడుస్తున్నాయని, నాణ్యమైన భోజనం, మైరుగైన విద్య అందుతుందా లేదా అనే విషయాలపై దృష్టి సారించకపోవడం వల్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థుల జీవితాలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని తెలిపారు. గురుకులాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మైరుగైన విద్య అందించకపోతే పోరాటం చేస్తామన్నారు. అనంతరం పాఠశాలలో సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాజోలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 512 మంది విద్యార్థులుండగా, తాగునీటి కోసం రెండు కుళాయిలు మాత్రమే ఉన్నాయని, భోజన సమయంలో విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. బాలికలకు మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాల అవరణ మొత్తం చెత్తాచెదారంతో నిండిపోయిందని విషకీటకాలు సంచారిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. మధ్యాహ్న భోజనం సరిగా లేదని, సాంబారుతోనే భోజనం పెడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ నాయకులు మత్తాలి, మాధవ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగస్తులను మోసం చేయడం దుర్మార్గం

గద్వాల అర్బన్, డిసెంబర్ 13 : సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీఆర్‌ఎస్ జిల్లా కోర్డినేటర్ కుర్వ పల్లయ్య డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని స్మృతివనం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల రేగులైజేషన్ కోసం చేపట్టిన సమ్మె శుక్రవారానికి 4వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని, ప్రతి ఉద్యోగికి రూ.10లక్షల ఆరోగ్య బీమా, ప్రభుత్వ నియామకంలో వెయిటేజ్‌ను కల్పించాలని, ఎస్ఎస్ఏ ఉద్యోగుల 12నెలల జీతం చెల్లించాలని, ఉద్యోగ విరమణ అయితే కనీసం రూ.20 లక్షల బెనిఫిట్స్ సదుపాయం, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్‌తో పాటు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సభ్యులు మోహన్ రావు, సుధాకర్, తాండ్రపాడ్ సుధాకర్ గౌడ్, గోపాల్, తిరుమలేశ్ ఉన్నారు.

హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

మాట్లాడుతున్న టి.సాగర్

వనపర్తి టౌన్, డిసెంబర్ 13 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీల అమలులో విఫలమయ్యాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతులకు అనేక హామీలు ప్రకటించినా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి కావస్తున్నా ఇంత వరకు ఒక్క హామీ అమలు చేయడం లేదని విమర్శించారు. నిర్దిష్ట సమయంలో అసంపూర్ణ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పి హామీలన్ని మరిచిపోయి కాలాయపన చేస్తుందన్నారు. రుణమాఫీని అసంపూర్తిగా చేసి గొప్పలు చెప్పుకుంటుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పనతో పాటు చట్టాల్లో మార్పు చేయాలని 65 ఏండ్లు దాటిన రైతులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, రైతు బీమాలో మార్పు చేయాలని, జిల్లా స్థాయిలో అఖిల పక్ష సమావేశాలు ఏర్పాటు చేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్క రించాలని, లేకుంటే ప్రభుత్వం రైతాంగంలోనే కాదు, ప్రజల్లోనూ విశ్వాసం కోల్పోతుందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డీ జ బ్బార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనే యులు, రైతు సంఘం బాల్‌రెడ్డి, పరమేశ్వరాచారి, లక్ష్మి, గోపి, దేవేందర్, రాజు, ఆవాజ్, పెద్దఖాజా, రవిప్రసాద్, భగత్, నాగరాజు, జనజ్వాల, మహేశ్, రాములు, రమేశ్, బుచ్చన్న, సాయి లీల, కవిత, వెంకట్రాములు, హుస్సేన్, రవిప్రసాద్, కురుమూర్తి తదితరులు ఉన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

• ఎస్పీ శ్రీనివాసరావు

ధరూరు పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పీ తోట శ్రీనివాసరావు

ధరూరు, డిసెంబర్ 13 : న్యాయాన్ని రక్షించడంలో రాజీలేని పోరాటం చేసే వారే పోలీసులనే నమ్మకం ప్రజల్లో కల్పించాలని ఎస్పీ తోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం ఆయన మండలంలోని రేవులపల్లి గ్రామంలోని పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ముందుగా ఆయన స్టేషన్‌లో పలు రికార్డులను తనిఖీ చేశారు. అలాగే స్టేషన్‌లో విధులకు సంబంధించి డ్యూటీ విధివిధానాలను ఎస్సై అబ్దుల్ షుకూర్‌తో ఆరా తీశారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సీఐ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిమ్మప్ప స్వామి సన్నిధిలో ఎస్పీ

మల్దకల్, డిసెంబర్ 13 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం ఎస్పీ శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ముందుగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి అక్కడ డీఎస్పీ, సీఐ, ఎస్సైలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ప్రత్యేక రూట్ మ్యాప్ తయారు చేయాలని వచ్చే భక్తులకు పోలీసుల సహకారం అందించాలని సూచించారు. సమావేశంలో డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు టంగుటూరి శ్రీను, టాటాబాబు, ఎస్సైలు సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పట్వారీ అరవిందరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఏడో రోజుకు చేరిన ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె

గద్వాలటౌన్, డిసెంబర్ 13: జిల్లా కేంద్రంలోని స్మృతి వనం వద్ద ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేస్తున్న సమ్మె కొనసాగుతుంది. శుక్రవారం నాటికి సమ్మె ఏడవ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు మాక్ అసెంబ్లీ నిర్వహించి నిరసన తెలిపారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు ధరూరు, మల్దకల్, గద్వాల ఎంఈవోలు రవీంద్రబాబు,సురేశ్, శ్రీనివాసగౌడ్ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాశాఖకు సేవలు అందిస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే తగు మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. అలాగే మాజీ ఎంపీటీసీ బీచుపల్లి, సీనియర్ సిటిజర్ ఫోరం అధ్యక్షుడు మహన్‌రావు, ప్రైవేట్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్, బీసీటీఏ అధ్యక్షుడు వెంకటేశ్ మద్దతు తెలిపారు.

మల్దకల్‌లో హనుమత్ వాహనంపై స్వామివారి ఊరేగింపు

వైభవంగా హనుమత్ వ్రతం

మల్దకల్, డిసెంబర్ 13 : ఆదిశిలాక్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి ఆలయంలోని హనుమాన్ ఆలయంలో హనుమత్ వ్రతాన్ని నిర్వహించారు. గురువారం రాత్రి 12గంటలకు హనుమత్ వాహనంపై బోడి ప్రభపై ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని దశమి కట్ట వరకు ఊరేగించారు. అలాగే శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ఆలయం నుంచి హంస వాహనంపై దశమికట్ట వరకు ఊరేగించారు. అలాగే మండలకేంద్రంలోని అడవి అంజనేయ స్వామి ఆలయంలో హనుమత్ వ్రతం సందర్భంగా స్వామి వారికి పం చామృతాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులకు తాగునీటి సౌకర్యం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంక్ మేనేజర్ గంగాధర్ మూ డు ప్రత్యేక ట్యాంకర్లను ఏర్పాటు చేయించారు. ఆయా కా ర్యక్రమాల్లో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి, శేషదాస వంశస్తులు ధీరేంద్రదాస్, బాబురావు, మధుసూదన్‌రెడ్డి, సీతారామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పదోపటాలం అదనపు కమాండెంట్‌గా జయరాజు

అదనపుకమాండెంట్ జయరాజుతో సిబ్బంది

ఎర్రవల్లి చౌరస్తా, డిసెంబర్ 13 : ఎర్రవల్లి మండలంలోని పదోపటాలం అదనపు కమాండెంట్‌గా జయరాజు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా పదోపటాలం సాయుధ చైతన్య పాఠశాల హెచ్ఎం, ఆర్ఐ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సిబ్బంది అదనపు కమాండెంట్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

పాడె మోసిన నిరంజన్‌రెడ్డి

దొండాయిపల్లిలో తారకమ్మ అంత్యక్రియల్లో పాడె మోస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

పాన్‌గల్, డిసెంబర్ 13 : వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలంలోని దొండాయిపల్లికి చెందిన బీఆర్‌ఎస్ నేత సుధాకర్‌రెడ్డి మాతృమూర్తి తారకమ్మ(90) శుక్రవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని పాడెమోశారు. ఆయన వెంట జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయక్, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి ఉన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

గద్వాల రూరల్, డిసెంబర్13 : ధరూర్, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని అపోలో ఫార్మసీ స్టోర్లలో పనిచేసేందుకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళా ఈనెల 17వ తేదీన ధరూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నామని మొత్తం 40 ఖాళీలు ఉన్నాయన్నారు. ఫార్మసిస్ట్‌గా పని చేసేందుకు డీ, బీ,ఎం-ఫార్మసీతో పాటు పీసీఐ సర్టిఫికెట్ 18-35 ఏండ్ల వయస్సు గల పురుష, మహిళ అభ్యర్థులు అర్హులని తెలిపారు. జీతం రూ.18300-25000 సీటీసీ పీఎం ప్లస్ ప్రయోజనాలు ఉంటాయని అన్నారు. ఫార్మసీ అసిస్టెంట్‌గా పనిచేసేందుకు ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీతోపాటు రెండేండ్ల మెడికల్ స్టోర్ అనుభవం, 20-35 ఏండ్ల పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు. జీతం రూ.14600-20,000 సీటీసీ పీఎం ప్లస్ ప్రయోజనాలు ఉంటాయన్నారు. అదే విధంగా అప్రెంటీస్ కోసం ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, ప్రెషర్స్ అర్హత కలిగి వయస్సు 19-26 ఏండ్ల పురుష అభ్యర్థులే అర్హులని వీరికి జీతం రూ.11,000 ఉంటుందన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యే వారు విద్యకు సంబంధించిన జిరాక్స్ కాపీలు, అనుభవం సర్టిఫికెట్, 5 ఫొటోలు తీసుకుని ఈనెల 17న మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 11గంటలకు నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరుకావాలని తెలిపారు. వివరాలకు 7207917714, 9177962210 నుంబర్లకు సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

వడ్డేపల్లి, డిసెంబర్ 13 : వడ్డేపల్లిలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించిన దుప్పట్లను శుక్రవారం ప్రత్యేకాధికారి పద్మ, ఎంఈవో నర్సింహ 390 మంది విద్యార్థులకు అందజేశారు.

తాసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

గద్వాల అర్బన్, డిసెంబర్ 13 : గట్టు తాసీల్దార్ ప్రతి విషయంలో డబ్బులు వసూలు చేస్తున్నారని, ఆయన చర్యలు తీసుకోవాలని గట్టు మండల ప్రజలు శుక్రవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి తాసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాసీల్దార్ ధరణి సమస్యలు, కల్యాణలక్ష్మి ఇలా ప్రతి విషయంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి ఫైల్‌పై రూ.5వేల నుంచి రూ.20వేల వరకు వసూలు చేస్తూ సామాన్యులను ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు. తాసీల్దార్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో తిమ్మప్ప, నరేశ్ ఉన్నారు.

విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 13 : ఇంటర్ వార్షిక పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఇంటర్ విద్యాధికారి ఎర్రఅంజయ్య అన్నారు. శుక్రవారం వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడు రోజులపాటు 13 సబ్జెక్టుల అధ్యాపకులకు నాలుగురోజులపాటు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మొత్తం 121మంది అ ధ్యాపకులు సమీక్షా సమావేశానికి హాజరయ్యారన్నారు. సమావేశంలో ప్రిన్సిపాళ్లు వినోద్‌కుమార్‌రెడ్డి, నరేందర్‌కుమార్ పాల్గొన్నారు.